

# చేదు నిజం

పార్థ

"నిన్న మొన్నటి వరకూ

ఆకాశానికెత్తేసిన పత్రికలు —వెంటపడిన నిర్మాతలు —వెర్రెత్తిపోయిన ప్రేక్షకులు—

ఏరీ! ఎక్కడా కనిపించరేం?" దీర్ఘంగా నిట్టూర్చింది నీలవేణి.

విశాలమైన ఆ గది మధ్యలో ఒంటరిగా ఆలోచనలతో ఆమె సతమతమవుతోంది.

ఎదురుగా అద్దాల బీరువాలో రకరకాల షీల్డులు —వివిధ సంస్థలు సన్మానించి అందించిన ప్రశంసాపత్రాలు —**150** దాకా ఆల్బమ్‌లు —అన్నింటిమీదా దుమ్ము పేరుకుపోయింది. చుట్టూ గోడలపైన పెయింటింగ్స్ —రకరకాల భంగిమల్లో ఆమె ఛాయాచిత్రాలు — అవన్నీ తనను వెక్కిరిస్తున్నట్టుగా అనిపించింది ఆమెకు.



"నువ్వు ఈ నేరం ఎందుకు చేశావు?" అనడి గారు జడ్జి.

"కావాలనే చేశాను" అన్నాడు సైకిల్ దొంగి లించిన దొంగ.

"అయితే...! నీకు మూడునెలలు కారాగారశిక్ష విధిస్తున్నాను" అన్నారు.

"బాబ్బాబా... మరో మూడు నెలలు పొడిగిం చండి... మీ పేరు చెప్పుకొని ఆర్నెల్లపాటు హాయిగా భోంచేస్తాను" అన్నాడు దొంగ.

— చందూవంశీ

ఆ రోజు ఉదయం జరిగిన సంఘటన నుంచి ఆమె ఇంకా తేరుకోలేదు. మనసంతా దిగులు ఆవరించింది. ఎవరి మీదో తెలియని కసి —ద్వేషం.

హీరోయిన్‌గా ఏడేళ్ళ జీవితంలో ఒక్కో సంఘటన —సినిమారీళ్ళలా కళ్ళముందు కదలాడింది.

ప్రస్తుత పరిస్థితిని తనెందుకు జీర్ణించుకో లేక పోతోందో ఆమెకు అర్థం కాలేదు.

"నటిగా తాను ఎవరికంటె తక్కువ —ఈ స్థాయికి చేరడానికి తనెంత కష్టపడింది" —

రాత్రీ పగలు లెక్క చెయ్యకుండా రెండు షిఫ్టులు పనిచేసేది. షూటింగ్‌లకు ఆలస్యంగా వెళ్ళడం —చెప్పా పెట్టకుండా డుమ్మా కొట్టడం వంటివి ఏనాడూ చేయ లేదు. ఎన్ని గంటలు పనిచేసినా అలసట దరి చేరకుండా షాట్ గేప్‌లలో చిన్న కునుకు తీసి షూటింగ్‌కి హాజరయ్యేది.

చిన్న నిర్మాతల పాలిట పెన్నిధి అని తనను ప్రశంసించే వారు. వెంటనే కాకపోయినా ఫరవాలేదు, ఓ సంవత్సరమైనా ఆగుతాం. మీరే మా చిత్రంలో యాక్ట్ చేయాలని బతిమాలేవారు. ప్రతి రోజూ కనీసం నలుగురైదుగురు నిర్మాతలు ఇంటిముందు 'క్యూ' కట్టేవారు.

అనారోగ్యం వచ్చినా, దగ్గర బంధువులు కాలంచేసినా షూటింగ్ ఎగ్గొట్టడమన్నది లేనే లేదు. వృత్తినే దైవంగా భావించేది తను.

మొన్నామధ్య ఓ నిర్మాతతో ఈ మాటంటే ఏమన్నాడు? "మాకోసం పనిచేశావా అమ్మా! నువ్వు నటించింది డబ్బు కోసమే కదా! అదేదో పెద్ద త్యాగమైనట్లు ఈ స్టేట్‌మెంటేమిటి?" అని కసిరాడు. మరో నిర్మాతయితే "వేషాల్లేవని డైలాగులు రాస్తున్నావా" అన్నాడు వ్యంగ్యంగా. నిర్మాతలకి తను మరీ లోకువయింది.

"కనీసం పత్రికలవాళ్లనయినా పిలిచి — నాలుగు ముక్కలు మాట్లాడితే —చేజారిన అవకాశాల్లో కొన్నయినా మళ్ళీ దక్కుతాయేమో —ప్రయత్నించి చూడా" లని సూచించింది కన్నడ హీరోయిన్ ఒకావిడ ఆ మధ్య కలిసినప్పుడు.

అదేదో మంచి ఆలోచన అని —మార్కెట్లో ఉన్న ఐదుగురు సినిమా పత్రికల వాళ్ళని గెట్ —టు —గెదర్‌కి ఆహ్వానించింది. నిర్మాతల్ని, తోటి కళాకారుల్ని పిలిస్తే —ఎవరో నలుగురైదుగురు తప్ప మిగతా వాళ్ళెవరూ రాలేదు.

పేపరువాళ్ళు 'బి' గ్రేడు ఆర్టిస్టు కింద జమ కట్టారో ఏమో! ప్రసిద్ధులయిన వాళ్ళెవరూ పార్టీలో కనిపించలేదు.

అన్నిటికంటె ఆమెను బాధపెట్టిన అంశం— జయంత్ రాకపోవడం!

అతను ఆమె మొదటి హీరో. దాదాపు పన్నెండు సినిమాలు కలిసి చేశారు. హిట్ పెయిర్‌గా సినిమా పరిశ్రమ వారి జంటను చెప్పుకునేది.

తాను నటించే ప్రతి చిత్రంలో ఆమెనే హీరోయిన్‌గా బుక్ చేయమని నిర్మాతల మీద ఒత్తిడి తెచ్చేవాడు. ఆమెకూడా సహకరించేది. ముందు అతనికి కాల్షీట్లు సర్ది మిగిలినవి ఇతరులకు కేటాయించేది.

తమ మధ్య ఎంత సాన్నిహిత్యం పెరిగిందంటే —అవుట్‌డోర్స్‌కి వెళ్ళినప్పుడు కూడా ఇద్దరూ కలిసి వెళ్ళే వాళ్ళు. ఒకే రూంలో బస. బయటకు వెళ్ళాలంటే ప్రయివేటుగా ఇద్దరూ వెళ్ళే వాళ్ళు—

తర్వాత ఇద్దరూ పెళ్ళి చేసుకుంటారని ప్రచారం సాగుతున్న తరుణంలో—

నీలవేణే ఆ ప్రస్తావన తెచ్చింది. అతడు తేలిగ్గా నవ్వాడు. "చూడు నీలూ! సినిమా హీరోయిన్‌కి గ్లామర్ ముఖ్యం —నువ్వు పెళ్ళి చేసుకున్నావనుకో —ఇప్పుడున్న క్రేజ్ తగ్గిపోతుంది. నీ మార్కెట్ కూడా పడిపోతుంది" — సూటిగా చెప్పాడు. "నువ్వంటే నాకిష్టమే. ఊటీ షూటింగ్ కెళ్ళినప్పుడు అక్కడి గుడిలో దండలు మార్చుకుందాం. హాయిగా మెగుడూ పెళ్ళాల్లా సెటిలవుదాం" అని ప్రపోజ్ చేశాడు. తను తిరస్కరించింది.

ఆ తర్వాత చిత్రంలో తనకు బదులుగా కొత్త హీరోయిన్‌కి అవకాశమిచ్చాడు జయంత్. మరెప్పుడూ అతని చిత్రాల్లో నటించలేదు.

పార్టీ పేరుతో పిలిచి తన మనసులో ఉన్న నాలుగు మాటలు చెప్పి కసి తీర్చుకోవాలనుకుంది నీలవేణి. అతను రాకపోవడం ఊహించని విషయం కాకపోయినా, వస్తే తన ఆశయం నెరవేర్చుకోవాలని ఆశించింది. పార్టీలో ఆమె ముక్తసరిగానే మాట్లాడింది. "ఈ ఏడెనిమిదేళ్ళు తెలుగు సినిమా పరిశ్రమకు అపారమైన సేవ చేశాను. అభిమానులు, చిత్ర నిర్మాతలు నన్ను నెత్తిన పెట్టుకుని చూశారు. ఇప్పుడు నా మనసు విశ్రాంతి కోరుతోంది. హాయిగా పెళ్ళి చేసుకుని —పరిశ్రమ నుంచి రిటైర్ కావాలనుకుంటున్నాను" అని చెప్పింది.

ఎవరూ పెద్దగా స్పందించినట్లు కనిపించలేదు. వచ్చినవాళ్లంతా బలవంతంగా మొహాన నవ్వు పులుముకుని —ఒక నమస్కారం పెట్టి వెళ్ళిపోయారు.

మరుసటి రోజు పేపర్‌లో —ఎక్కడో మూల —పాఠకుల దృష్టి పడని చోట —మూడు

దారినపోతున్న ఉషని ముద్దెట్టుకుని-

"సారీ మా ఆవిడనుకున్నా" అన్నాడు నవ్వుతూ శేఖర్.

"ఫెళ్ళున చెప్పుతో కొట్టి సిగ్గుపడుతూ అంది —"సారీ మా ఆయనను కున్నా" దిమ్మెరపోతూ చెంప పట్టుకుని చూస్తుండిపోయాడు.

— చందూవంశీ





"నా పెళ్ళికాకముందు మాట పాటలు పాడేవాణ్ణి, కథలు రాసేవాణ్ణి అప్పుడప్పుడు గిటార్ కూడా వాయించేవాణ్ణి. ఇప్పుడవన్నీపోయాయ్" బాధగా చెప్పాడు చంద్రం తన ఫ్రెండ్‌తో.

నీ పెళ్ళి వల్ల కొందరి ప్రజల బాధలు తప్పాయన్నమాట" హాయిగా నిట్టూరుస్తూ చెప్పాడు.

— చందూవంశీ

వాక్యాల్లో —"సినీ నటి నీల —రిటైర్‌మెంట్ యోచన" అన్న చిన్న వార్త వేశారు. ఓ పత్రికలో అయితే —'వేషాల్లేకపోతే —మూటాముల్లే సర్దుకుని వెళ్ళక —ఈ మహానగరంలో కూర్చుని ఏంచేస్తుంది' అన్న కామెంట్ కూడా కలిపారు.

ఆమె మనసు బాధగా మూలిగింది. నిర్మాతలకు కాసులు పండించిన తను —రిటైర్‌మెంట్ ప్రకటన చేయగానే —కనీసం ఒకటి రెండు చిత్రాల్లో నిర్మాతలు అవకాశమివ్వకపోతారా అని ఆశించింది. పెద్దగా ఎవరూ పట్టించుకోలేదు.

ఈ రోజు నిర్మాతలకి తన అవసరం లేదు. కొత్త హీరోయిన్లు వస్తున్నారు. వేషం ఇస్తే చాలు. ఏం చూపించడానికైనా వెనకాడటం లేదు. కళారాధన —నటనకే అంకితం వంటి డైలాగులు వాళ్ళ నోట్లోంచి రాలవు. ఎంతసేపూ బిజినెస్. నిర్మాతల్నించి వీలయినంత వరకూ పిండుకోవడం —నిర్మాతలేమైనా తీసిపోయారా? ఎప్పటికప్పుడు కొత్త ఆర్టిస్టు కోసం ఎగబడుతున్నారు. అవసరమైతే పరభాషా చిత్రాల నుంచి హీరోయిన్‌లని దిగుమతి చేసుకుంటున్నారు. భాష అర్థం కాకపోయినా ఫరవాలేదు. లిప్‌మూమెంట్ ఇస్తే చాలు. మాటలు, పాటలు డబ్బింగ్‌లో సరి చూసుకుంటామని చెబుతున్నారు. "వేలం వెర్రి పెరిగిపోయి —తనలాంటి ఆర్టిస్టులకు అవకాశం రావడం లేదు."—

ఆలోచనల్లో ఉన్న నీలవేణి ఫోన్ మోగడంతో —సోఫాలోంచి లేచి డ్రాయింగ్‌రూమ్‌లోకి వెళ్ళింది. "తాను కోరుకున్న ఫోన్ అయితే ఎంత బావుణ్ణు" అనుకుంది.

తీరా చూస్తే రాంగ్ నెంబర్ —"ఇక్కడా ఎదురుగాలేనా" విసుక్కుంటూ బయటకొచ్చింది. పొద్దుణ్ణుంచీ తానేమీ తినలేదన్న విషయం గుర్తుకొచ్చింది. "మొహం కడుక్కుని కొంచెం కాఫీ తాగితే గాని ఈ నిస్సత్తువ పోదు" గాఢంగా ఓ నిట్టూర్పు విడిచింది.

నిలువెత్తు అద్దంలో —తన ప్రతిబింబం తనకే ఆశ్చర్యంగా కనిపించింది. లోతుకుపోయిన కళ్ళు —పీక్కుపోయిన దవడలు — అసలే నలుపేమో —పోషణ తగ్గి —శరీరం మరింత కళావిహీనంగా ఉంది.

తన కళ్ళవంక ఆరాధనగా చూసుకుంది. ఈ కళ్ళనే కదూ! దర్శకులు సెల్యూలాయిడ్ మీద ఎంత అందగా ప్రదర్శించే వాళ్ళు. ఓ ఫోటోగ్రాఫర్ కేవలం కళ్ళని ఫోటో తీసి ఎగ్జిబిషన్‌లో పెట్టాడు. పత్రికలు కవర్ పేజీలు వేశాయి. సినిమాజీవులు వేనోళ్ళ పొగిడే వాళ్ళు —అంతెందుకు —ఓ కవి ఏకంగా పాటే రాశాడు. "ఇప్పుడు ఈ కళ్ళు జనానికి మొహమెత్తాయి" అనుకుంది విచారకరంగా.

ఇంటి దగ్గరున్నప్పుడు ఆమెకు మేకప్ చేసుకునే అలవాటు లేదు. గబగబా మొహానికి కాస్తంత పౌడరు అద్దుకుంది.

ఫ్లాస్కులో ఉన్న కాఫీని కప్పులోకి ఒంపుకుంటుంటే —గణగణమంటూ ఫోన్ మోగింది. ఉదయం నుంచి ఆ ఫోన్‌కాల్ కోసమే ఎదురు చూస్తున్నట్లుగా —కాఫీకప్పును పక్కనున్న టీపాయ్ మీద ఉంచి —ఒక్క ఉదుటున పరుగుతీసింది.

అవతలనుంచి వచ్చే మాటల్ని ఆమె ఊహించుకుంటోంది. ఆమె కళ్ళల్లో మెరుపు. "హమ్మయ్య ఈ ప్రయత్నమైనా నెరవేరితే అదృష్టం పండినట్లే!" అనుకుంటూ రిసీవర్ ఎత్తింది. అంతలోనే ఆమె మొహంలో రంగులు మారాయి.

"మేడమ్! మీరు పంపిన చెక్ అందిందని అయ్యగారు చెప్పమన్నారు. అయితే ఈసారికి టిక్కెట్టివ్వటం సాధ్యపడదట. అసెంబ్లీ ఎన్నికలకి పరిశీలిస్తామని చెప్పారు" గడగడా మాట్లాడేసి ఆ వ్యక్తి ఫోన్ పెట్టేశాడు. మరో చేదు అనుభవం. జీర్ణించుకోలేకపోతోంది ఆమె. ఒక్కసారి మంచంమీద కూలబడింది. "ప్రెస్‌వాళ్ళ గెట్ —టు —గెదర్‌కి పదివేలు — పార్టీ ఫండ్ పేరుతో సమర్పించుకుంది 50 వేలు —వెరసి 60 వేల ఖర్చు —ఏ నిర్మాతో కరుణిస్తే ఒక్క సినిమాతో సంపాదించవచ్చు. అయితే అంత అదృష్టమేదీ!"

ఆమెకు జయంత్ గుర్తుకొచ్చాడు. సినిమా తారకు గ్లామర్ ముఖ్యమన్న అతని మాటలు చెవుల్లో మార్మోగాయి. నిజమే. ఇప్పుడు తనకి గ్లామర్ లేదు. సినిమావాళ్ళకి, పత్రికలవాళ్ళకి —ఆఖరికి డబ్బులిచ్చి టిక్కెట్టు కొనుక్కుందామనుకున్నా రాజకీయ నాయకులకి తనవసరం లేదు.

ఓ గొప్ప సత్యం బోధపడిన దానిలా ఆమె నిర్వికారంగా నవ్వుకుంది. మంచంమీదున్న చెక్‌బుక్ ఫ్యాన్ గాలికి రెపరెపలాడుతోంది. మరోసారి తాను మోసపోదలుచుకోలేదన్నట్లు —ఆమె దాన్ని తీసి గోడకేసి విసిరికొట్టింది.

*

గార్డెన్‌లో కాఫీ ఎడ్వర్టయిజ్‌మెంట్ షూటింగ్ జరుగుతుంది.

మోడల్ అంటోంది... ఈ కాఫీ రుచిగా చాలా బాగుంటుంది. ఎందుకంటే"

"ఫ్రీగా వస్తుంది కదా అందుకు" చూస్తున్న గుంపులో వో తుంటరివాడు అందుకుని చెప్పాడు.

— చందూవంశీ

